**కథ**

ఆంధ్రప్రభ వంగూరి ఫౌండేషన్
అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల
కథల పోటీలో 5000 రూపాయలు
బహుమతి పొందిన కథ

**6**

# స్నేహ సౌరభం

- అల్లూరి గౌరీలక్ష్మి



రవ్య ఆఫీసునుంచి వస్తూనే "ఆకలి బాబోయ్" అంటూ ఆపిల్ ముక్కలు కోసి తినడం మొదలు పెట్టింది. భర్త రాజేష్ తల్లితో

మాట్లాడుతుంటే వింటోంది. రాజేష్ అలవాటుగా తల్లిని ఆట పట్టిస్తున్నాడు. "మమ్మీ! మీ పిన్ని మనవరాలి పెళ్లికి మేం లీవ్ పెట్టి రావాలా! ఊరు కోమ్మా! ఇంకెప్పుడు ఎదుగుతావమ్మా! పిచ్చి మమ్మీ! నువ్వెళ్లిరా! అదే ఎక్కువ! బై మమ్మీ! రేపు చేస్తాలే ఫోన్! మీ కోడలు బానే ఉంది. ఇప్పుడే వచ్చింది యాపిల్‌కి అడ్డంపడింది అని ఫోన్ పెట్టేశాడు. "ఏంటట" అంది ఆసక్తిగా రమ్య.

"అమలాపురం పక్కన మురమళ్ళలో పెళ్లి మనల్ని కూడా రమ్మంటోంది" అన్నాడు తనో ఆపిల్ తీసుకుంటూ.

"రాజేష్! నేను వెళ్తా పెళ్లికి ప్లీజ్" అంది రమ్య.

"పని లేదా ఏంటి! నాలుగు రోజులు స్ట్రెయిన్, రెండు రోజులు లీవ్ వేస్ట్' అన్నాడు భార్య మాట కొట్టి పారేస్తూ.


"రాజేష్! నాకు పల్లెటూళ్లన్నా వారి ప్రేమలన్నా చాలా ఇష్టం. నేను పుట్టినప్పటి నుండీ బెంగుళూరు లోనే ఉన్నాను. ఇప్పుడు చెన్నై. ఈ పెళ్ళికి నేను వెళ్తానంతే! మీ అమ్మకి చెప్పు" అంటూ తొందర చేసేసింది రమ్య.

"ఆర్యూష్యూర్!" మళ్లీ అంటూ తల్లికి ఫోన్ చేసి రమ్య ఉత్సాహం గురించి చెప్పాడు. ఆవిడ ఆనందంతో పొంగిపోయింది. "ఇంకోసారి నిన్నడిగితే అడుగు మేమిద్దరం తెగ ఎంజాయ్ చేస్తాం చూడు. అంటూ మురిసిపోయింది రాజేష్ తల్లి రేవతి.

నీకిదేం సరదా! సాఫ్ట్‌వేర్ ఇంజనీరువై ఉండి! టీనేజర్‌లా ఊరిలో గంతులెయ్యడానికి?" వెక్కిరించాడు రాజేష్. భోజనాల దగ్గర రమ్యని సినిమాల్లో పెద్దపెద్ద ఫ్యామిలీలని చూపిస్తారు. అవి నాకిష్టం. పల్లెటూరిలో పెళ్ళిళ్ళలో అంత మంది బంధువులుంటే ఎంతో బావుంటుంది. వాళ్ల సరసాలూ, సరదాలూ చూడాలని పిస్తుంది. పల్లెటూరిలో పరిసరాలు ఎంతందంగా ఉంటాయో! అలా మనుషుల మధ్య ప్రేమ, స్నేహం, అభిమానం వెల్లి విరుస్తూ ఉంటే ఎంత తృప్తిగా ఉంటుందో కదా!" అంది రమ్య ఉత్సాహంగా.

"ఓహో! సినిమాల్లో నీన్లు చూసి ఆరాధన పెంచు కున్నావా! అవన్నీ అతిశయోక్తులే! అక్కడ మనుషులంతా అంత ప్రేమగా ఉండకపోవచ్చు. ఆలోచించుకో" నవ్వాడు రాజేష్.

"మన సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో మనుషుల మధ్య సంబంధాలే ముంటాయి? హాయ్‌లూ,



బాయ్‌లూ తప్పు. పక్కవాడి మీద ప్రేమా, దయా ఉండవు. ఎవడిగోల వాడిది. ఎవడి బిజీ వాడిది. అందుకే ఇక్కడి లైఫ్ బోర్. అక్కడి మనుషుల్లా ప్రశాంతంగా ఉండాలి" అంది రమ్య.

"ఈ భావుకతత్వాలన్నీ ఎంత వదిలేస్తే అంత సుఖం మనకి" అన్నాడు రాజేష్" నువ్వొక రోబోవి! సెన్సేషన్ తక్కువ. ఎంత సేపూ ప్రాజెక్టుల గురించీ, హైక్‌ల గురించీ ఆలోచిస్తావు" అంది రమ్య.

"నువ్వే గొప్ప మానవత్వం మూర్తీభవించిన మనిషివి" అన్నాడు రాజేష్ కవ్వింపుగా.

నిజం చెప్పు రాజేష్ తోటి వారిపై సానుభూతి చూపి, వారికి సాయం చేసే వాళ్లు ఎవరున్నారు చెప్పిక్కడ?" అంది వాదనకు దిగుతూ.

"రమ్యా! తోటి మనిషికి సాయం చెయ్యాలన్న తపన సహజంగానే అందరికీ ఉంటుంది. అక్కడి వాళ్ళకి కాస్త తీరిక ఎక్కువ వుండడం వల్ల తోటివాణ్ణి పట్టించుకుంటారు. ఇక్కడ మనకి టైమ్ ఉండదు. అయినా అవసరం వస్తే సాయపడకుండా ఉండలేరు. మానవ ప్రకృతి అదే! పరిసరాలు, పరిస్థితుల్ని బట్టి కాస్త తేడా ఉంటుంది తప్ప, ఇక్కడి వాళ్ళు చెడ్డవాళ్లు, అక్కడంతా మంచివాళ్ళు అనుకోకూడదు. అసలు నీ అవగాహనే తప్పు" అన్నాడు రాజేష్.

షటప్! అన్నీ పెద్ద ప్రొఫెసర్‌లా చెప్పకు. నాకూ తెలుసు. నువ్వాలోచించినట్టే నేనూ ఆలోచించాలా! అయినా వెళ్ళేదాన్ని నేను. నీకేంటి బాధ?" అంది అరుస్తూ రమ్య.

"ఒకే! కూల్‌డౌన్ యార్" అన్నాడు రాజేష్ నవ్వుతూ.

"ఈ రోజు మార్నింగ్ మా ప్రాజెక్ట్ హెడ్ ప్రవీణ దగ్గరికి వెళ్లాను. ఏదో అయిదారేళ్లు సీనియర్ కదా అని నా ఆరోగ్యం గురించి నా డౌట్‌లన్నీ అడిగాను. అంతా విని ఎటో చూసింది. విందో తెలీదు. వినలేదో తెలీదు. ఇంతలో ఫోన్ వస్తే బుక్ తీసుకుని, ఏదో వింటూ నోట్ చేసుకుంటూ కూర్చుంది. నాకు చిరాకేసి లేచి వచ్చేశాను. అదీ తోటి వాళ్లమీద మీకుండే సానుభూతీ, కన్సర్న్" అంది కోపంగా రమ్య. రాజేష్ మౌనంగా ఉండిపోయాడు.

మర్నాడు శుక్రవారం ఆ రాత్రి బయలుదేరి హైదరాబాద్‌కి శనివారం ఉదయానికి చేరింది రమ్య. మావగారు రామారావువచ్చి స్కూటర్‌లో ఇంటికి తీసుకుని వెళ్లాడు. ఆయన సెక్రటేరియట్ సెక్షనాఫీసరు. రేవతి హైస్కూలు టీచరు. కోడలికోసం ఆమె లీవుపెట్టి తయారుగా వుంది.

"ఈ రోజు మార్నింగ్ మా ప్రాజెక్ట్ హెడ్ ప్రవీణ దగ్గరికి వెళ్లాను. ఏదో అయిదారేళ్లు సీనియర్ కదా అని నా ఆరోగ్యం గురించి నా డౌట్‌లన్నీ అడిగాను. అంతా విని ఎటో చూసింది. విందో తెలీదు. వినలేదో తెలీదు. ఇంతలో ఫోన్ వస్తే బుక్ తీసుకుని, ఏదో వింటూ నోట్ చేసుకుంటూ కూర్చుంది. నాకు చిరాకేసి లేచి వచ్చేశాను. అదీ తోటి వాళ్లమీద మీకుండే సానుభూతీ, కన్సర్న్" అంది కోపంగా రమ్య. రాజేష్ మౌనంగా ఉండిపోయాడు.

భోజనాలయ్యాక ఇద్దరూ షాపింగ్‌కి బయలుదేరారు. కోడలికి మంచి డ్రెస్ కొనిపెట్టింది రేవతి. బలవంతంచేసి ఆమె కొక చీర కొన్నది రమ్య. ఇంకా, అవీ, ఇవీ, పెళ్లి గిఫ్ట్ కొని రాత్రికి అమలాపురం బస్‌కి బయలుదేరారు అత్తాకోడలూ.

పొద్దున్నే ఆరయ్యేసరికి అమలాపురం చేరి మురమళ్ళ బస్ఎక్కారు. ఆ పచ్చదనం చూసి ఉబ్బితబ్బిబ్బయ్యింది రమ్య."కేరళ ఇలాగే ఉంటుందత్తయ్యా!" అని కెమెరాతో ఫొటోలు తీసే పనిలో పడిపోయింది.

మురమళ్ళలో దిగి బంధువులింటికి ఆటోలో చేరారిద్దరూ. ఆరాత్రి పెళ్ళి, ఆ పెళ్ళి సందడి చూడగానే రమ్య ఎగిరిగంతేసింది. స్నానం చేసి చీర కట్టేసుకుని వాళ్లలో చేరిపోయింది. రేవతి బంధువుల పలకరింపుల్లో మునిగి పోయి నా కోడల్ని కనిపెట్టుకునే ఉంది. చుట్టాలందరూ ఓ గంట వరకూ రమ్యను ఐశ్వర్యారాయ్‌ని చూసినట్టు చూశారు. ఎడాపెడా ఇంటర్వ్యూ చేశారు.

నీ జాబ్‌కి ఎన్నిగంటలకి వెళతావ్! ఎన్ని గంటల కొస్తావ్! రాజేష్‌కి వండి పెడతావా! వాడేవండుతాడా! అసలు నీకు వంటొచ్చా! కూరలువండి అమ్ముతారంట కదా! అవేకొంటావా! చెన్నైలో చాలా చిన్న ఇల్లు తీసుకున్నారంట. మేం ఎవరమూ రావద్దనా!" ఇలా రాపిడ్ రౌండ్ ప్రశ్నలన్నింటికీ ఓపికగా జవాబులిచ్చింది రమ్య.

రమ్య ఈడు అమ్మాయిలు రమ్యని తమలో కలుపుకున్నారు నెమ్మదిగా. రేవతి ఊపిరి పీల్చుకుంది. పెళ్లివేడుకంతా దగ్గరగా చూసి ఆనందించింది రమ్య. భోజనాలలో వడ్డన కూడా చేసింది. పెళ్ళయ్యి పెళ్లి కూతురు వెళ్ళాక అర్ధరాత్రి అంతా నిద్రలకి పడ్డారు, కాస్త ఎండెక్కి లేచి తయారయ్యారు అత్తా కోడలూ.

"రమ్యా! మా బంధువులం దరికీ వెళ్ళి కనబడాలి!" అంటూ టిఫిన్ తిన్నాక రేవతి అందరిళ్లకీ బయలు దేరింది. అంతా రమ్యని ఉత్సుకతతో చూశారు. పలకరించారు. శాయశక్తులా ఏవో అర్థంకాని మాటలన్నారు. అవి పుల్ల విరుపుల్లా అనిపించాయి రమ్యకి మొత్తానికి రమ్యని అందరూ శత్రువులా చూసినట్టు తోచింది రేవతికి కూడా. రమ్య ఫొటోలు తీసుకుంది తోటలో.

రేవతికి వరసకి చిన్నమ్మ అయ్యే ఆవిడ రమ్యతో అంది "ఇదిగో పిల్లా! మా అమ్మాయిని ఏమన్నా అనే ముందు దాని వెనక మేమంతా ఉన్నామని గుర్తుంచుకో" ఆమాటకి రమ్యబిక్కచచ్చిపోయింది. రేవతి కోడలి వీపు తట్టింది సరదాగా నవ్వేస్తూ, వాతావరణాన్ని తేలిక చేస్తూ.

ఒక ముసలాయన "ఏంటి నువ్వు కూడా ఉద్యోగమా! బావుంది. పిల్లల్ని కని అత్తమొహాన కొడతావన్నమాట పెంచమని" అన్నాడు పెదనాన్నా! "నేను రెడీ! పెంచడానికి" అంది రేవతి ఆ ముసలాయన చేతులు పట్టుకుంటూ ప్రేమగా.

ఆ సాయంత్రం హైదరాబద్ బస్ ఎక్కారు రేవతీ, రమ్యా. "అత్తయ్యా! ఈ ఊర్లో అందరికీ వ్యంగ్యపు మాటలు తప్ప మామూలు మాటలు రావా" అంది అసహనంగా రమ్య బస్‌లో "ఏవో సరదాగా అనే మాటలు అంతే" కొట్టిపారేసింది రేవతి.

హైదరాబాద్‌లో దిగి ఇంటికెళ్ళాక రామారావు" బాగా ఎంజాయ్ చేశావా తల్లీ" అనడిగాడు కోడల్ని. "వాళ్ల మాటలు నాకు నచ్చలేదు మావయ్యా. ఇంకోసారి పోను అనేసింది రమ్య." ఉద్యోగం చేసే పిల్లలు అంత సున్నితంగా ఉండకూడదు. నవ్వుతూ జవాబు చెప్పెయ్యాలి!" నవ్వేశాడాయన.

అదే రోజు రాత్రి చెన్నైకి బయలు

# 'గురు' తుల్యులు

ఆమె ఫీజీ నించి హిందీలో ఉన్నత విద్య కోసం ఆగ్రా కేంద్రీయ హిందీ సంస్థాన్‌లో చేరింది. ఆమె ప్రొఫెసర్ అరుణ్‌చతుర్వేది బండారాన్ని ధైర్యంగా ఒక సన్మాన సభలో అరిచి గోల పెట్టి బైట పెట్టింది. డిసెంబర్ 6, 2009న హాస్యకవి ప్రొఫెసర్ అశోక్ చక్రధర్‌కి సన్మానం చేస్తున్నారు. హేమాహేమీలు , ప్రొఫెసర్స్, డైరెక్టర్, హిందీ అభిమానులంతా ఉన్నారక్కడ. ప్రోగ్రాం దాదాపు అయిపోవస్తుండగా ఒకమ్మాయి లేచి పెద్దగా అరవసాగింది, ఇక్కడి ప్రొఫెసర్ అరుణ్‌చతుర్వేది అమ్మాయిల జీవితాలతో ఆడుకునే కామపిశాచి నేను భారతదేశం గూర్చి ఎంతో గొప్పగా ఉంటుందని విని మోసపోయివచ్చా నాకు న్యాయం జరగాలి ఆమె పేరు స్వర్ణమాల! తండ్రి ఫిజీలో టాక్సీనడుపుతూ కూతుర్ని చదువుకోసం పంపాడు. అతని తాతలు భారత్‌నించి ఫీజీకి వలస పోయారు. అయినా తన పూర్వీకుల దేశం అనే ప్రేమ, అభిమానంతో కూతుర్ని భారతదేశం పంపాడు. స్వర్ణమాల మంచి తెలివి తేటలున్న ఆల్ రౌండర్. పత్రికా విలేఖరిగా మారాలని ఆమె ఆశ. రేడియో, ఫీజీ-2, రేడియో మిర్చీ4లో ఎనౌన్సర్‌కూడా. విదేశీ భాషలు నేర్చుకోవాలనే తహతహతో, హిందీలో ప్రావీణ్యం సంపాదించాలనే, ఆగ్రా హిందీ సంస్థాన్‌లో చేరింది. సెప్టెంబర్ 2009లో స్వర్ణమాల ఆగ్రాలోని హాస్టల్లో చేరింది. ప్రొఫెసర్లంతా ఆమెకు ఉన్న తెలివి తేటలను, ఉత్సాహాన్నిచూసి ముచ్చటపడి ప్రోత్సహించసాగారు. కానీ అరుణ్‌చతుర్వేది ఇంకాస్త చనువుతీసుకుని కష్టసుఖాలు తెలుసుకుంటుంటే అబ్బ! నాన్నలా ఆదరిస్తున్నాడన్న ఆ పిల్ల ఆనందం త్వరలోనే ఆవిరిగా మారింది. మొబైల్‌లో సతాయించసాగాడు. 3,4 నెల్లలోనే ఆ ప్రొఫెసర్ మనసు, అతని కుత్సితబుద్ధిని గ్రహించింది. ఆ లవ్ గురువు ఆమె అందానికి ముచ్చటపడి ఆమెను ఉచ్చులోకి లాగాలనుకున్నాడు. అప్పటికే అతని శాడిజానికి చాలా మంది అమ్మాయిలు మానసికంగా బలైనారు. వారిపని ముందు గొయ్యి, వెనుక నుయ్యిలా మారింది. ఎస్.ఎం.ఎస్, చచ్చుపుచ్చు జోక్స్‌తో స్వర్ణమాలని సతాయిస్తూంటే డైరెక్టుగా అడిగేసింది. మీరిలా ఎందుకుచేస్తున్నారని? అంతే నీవేం మడికట్టుకుని కూచున్నావా? అందరమ్మాయిలు నోర్మూసుకున్నారు, నీవూ నోరుమూసుకో అని గద్దించాడు. వెంటనే ఆమె రిజిస్ట్రార్, డైరెక్టర్‌కి కంప్లైట్ చేసినా ఫలితం శూన్యం. చదువు మధ్యలో ఆపేసి ఫీజీ తిరిగివెళ్లిపోవాలని నిర్ణయించుకుంది. 9 డిసెంబర్‌న ఒక సభ ఏర్పాటు కాబోతున్నదని తెలుసుకుని, గుట్టురట్టుచేయాలని నిశ్చయించుకుంది. హాస్యకవి ప్రొఫెసర్ చక్రధర్‌కే డైరెక్టుగా చెప్పాలని నిర్ణయించుకుంది. అంతే ఆసన్మాన సభలో పెద్దగా అరిచి గోలపెట్టింది. ఆమె కంఠశోష శుద్ధవేస్టు అయింది. అక్కడున్న సోకాల్డ్ పెద్దమనుషులంతా పెదవి విప్పలేదు. కనీసం అయ్యో అన్న సానుభూతి పదం కూడా రాలేదు. వచ్చినవారంతా చల్లగా కారులో జారుకున్నారు. విదేశీ విద్యార్థుల సమస్యలను వినటం కోసం అశోక్ చక్రధర్‌తో పాటు డైరెక్టరు, రిజిస్ట్రారు ఉన్నారు. విలేఖరులను, ప్రెస్‌ని దూరంగా ఉంచారు. ఎంతోమంది ఆఫ్ఘన్ విద్యార్థులు కూడా తమపై అత్యాచారాలు జరిగాయని మొత్తుకున్నారు. వారిని లోపల చితక బాదారుట. విలేఖర్లతో స్వర్ణమాలని మాట్లాడనీయకుండా అడ్డగించారు. ఆమెని హాస్టల్‌గదిలో బంధించారు. మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ఇలా హైడ్రామా నడిచింది. పేరుకి ఒక కమిటీని వేశారు. నామ్‌కేవాస్తే 10 డిసెంబర్‌న పేపరులో స్వర్ణమాలపై అత్యాచారం జరిగిందని తెలుసుకున్న ఆగ్రామేయర్ అంజులా సింహ్ హిందీ సంస్థాన్ డైరెక్టర్ని కలిసింది. అందరి దుమ్ము దులిపింది. స్వర్ణమాలని పిలిపించమని మేయర్ ఎన్ని సార్లు అడిగినా ఎవరూ కిమ్మనలేదు. ఆఖరికి ఆమెను పిలిపించారు. వెంటనే ఆమె అక్కున చేర్చుకుని డోంట్ వర్రీ! న్యాయం చేకూరుస్తా ఓ దార్చింది.

జోక్స్‌తో స్వర్ణమాలని సతాయిస్తూంటే డైరెక్టుగా అడిగేసింది. మీరిలా ఎందుకుచేస్తున్నారని? అంతే నీవేం మడికట్టుకుని కూచున్నావా? అందరమ్మాయిలు నోర్మూసుకున్నారు, నీవూ నోరుమూసుకో అని గద్దించాడు. వెంటనే ఆమె రిజిస్ట్రార్, డైరెక్టర్‌కి కంప్లైట్ చేసినా ఫలితం శూన్యం.

మసిపూసి మారేడు కాయ చేసి 11 డిసెంబర్‌న స్వర్ణమాల చతుర్వేదికి మధ్య సయోధ్య కుదిర్చారు బలవంతంగా. మేయర్‌కి స్వర్ణమాల, చేత లెటర్ రాయించారు. చతుర్వేది తన తప్పుడు పనులకు సిగ్గుపడుతున్నాడు కాబట్టి నేను నాకేసుకుని ఉపసంహరించుకుటున్నాను ఆ కేసుని ఇంకా ఒకత్త మలుపులు తిప్పారు. ఆఖరన ఏమిజరిగిందంటే ఆమెపై అనేక రకాలుగా పుకార్లు, బురదచల్లే ప్రయత్నాలు జరిగాయి. ఆమె మతం మార్చుకుని ఆఫ్ఘనిస్థాన్ వెళ్తోందన్నారు. చదువు ఆపేసి స్వదేశం ఫీజీ వెళ్తోందన్నారు. పోలీసు డి.ఐ.జి. మాత్రం తనకు ఏ విషయం తెలీదని, ఎలాంటి కేసురాలేదని చెప్పాడు.

కేసు ఎన్ని మలుపులు తిరిగిందో ఆదేవుడికే తెలియాలి మరి విద్యారంగంలో కూడా ఇలాంటి ప్రొఫెసర్లుంటే చాలా కష్టం కదూ?

- సండే డెస్క్

దేరింది రమ్య. "థాంక్స్ మావయ్యా!, అత్తయ్యా!" అంటూ రేవతిని కౌగలించుకుని బుగ్గపై ముద్దుపెట్టుకుని ట్రైనెక్కింది. 'కల్మషంలేనిపిల్ల' అనుకుంటూ రేవతి కోడలి తల నిమిరింది.

ఇంటికి రాగానే కంప్యూటర్ ముందు కూర్చుని కెమెరానుండి ఫొటోలు దాన్లో పెట్టింది రమ్య. తల్లి పంపిన స్వీట్లూ, హాట్లూ డబ్బాలో సర్దుకుంటూ తింటూ ఫొటోలు చూశాడు రాజేష్" ఆ ఊరిలో తోటలూ, కాలవలూ, బాతులూ తప్ప మనుషుల్లేరా?" అడిగాడు రమ్యని.

"అవే బావున్నాయి మనుషులకంటే అందుకే అవే ఉంచాను" అంది రమ్య స్నానానికి వెళుతూ. రాజేష్ ఆశ్చర్యంగా చూశాడు.

స్నానం చేసి కాఫీతాగుతూ "మెయిల్ చెక్ చేసుకుంటానులే!" అంటూ సిస్టమ్ ముందు కూర్చుంది రమ్య. ప్రాజెక్ట్ హెడ్ ప్రవీణ మెయిల్ ఉంది. రమ్య బయలుదేరిన రాత్రి ఇచ్చిన మెయిలది. ఈ మహాతల్లికి నాకు మెయిల్ చేసే తీరిక ఉందా? అనుకుంది రమ్య ఓపెన్ చేస్తూ. "రమ్యా! నిన్ననే ఆరోగ్యం గురించి చెప్పావు. నేను, నా ఫ్రెండ్ మంచి గైనకాలజిస్ట్ స్రవంతితో మాట్లాడాను. నెంబరిస్తున్నాను. ఆమె చెన్నైలోనే ఉంటుంది. నా పేరు చెప్పిమాట్లాడు. పర్సనల్‌గా వెళ్లక్కర్లేదు. తగిన సలహా ఇస్తానంది. ఓ.కే. ప్రవీణ"

అది చదవగానే రమ్య ఎంతో హాయిగా ఫీలయింది. ఎంతో దూరం పోయి తిరిగొచ్చాక, తన మెయిల్ బాక్స్‌లోనే గుబాళించిన స్నేహ సౌరభాన్ని తృప్తిగా ఆఘ్రాణించింది రమ్య. తన అంచనా తప్పయినందుకు రమ్య మనసు బాధపడకపోగా ఆనందడోలిక లూగింది చిత్రంగా.